# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ మంగళవారం, 11 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 188 పేజీలు 08 వెల :


## 8.6 లక్షల మందికి

# రైతుభరోసా..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్రంలోలోని రెండు ఎకరాల వరకు ఉన్న రైతన్నలకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం రైతు బరోసా నిధులను విడుదల చేసింది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 8,65,999 మంది రైతులకు ఉన్న 11,79, 247.17 ఎకరాలకు మొత్తం రూ.707.54 కో ట్ల నిధులు వారి వారి బ్యాంకు ఖాతాల్లో జ మ అయ్యాయి. ఇప్పటికే రెండు విడతల్లో రైతు భరోసా కింద 21,45,330 మంది రైతులకు రూ.1,126. 54 కోట్ల నిధులు ప్రభుత్వం రైతులకు అందజేసింది. మొత్తంగా రెండు ఎకరాల వరకు ఉన్న సాగు రైతులకు రైతు బరోసా కింద సోమవారం నాటికి 34.69లక్షల మంది రైతు లకు రూ.2,218.49 కోట్లు వారి బ్యాంకు ఖా తాల్లోకి చేరాయని ప్రభుత్వం ప్రకటించింది. రై తుల ఆధార్ కార్డును బ్యాంక్ అంకౌంట్లకు అ నుసంధానం చేసి దశల వారీగా ప్రభుత్వం జ మచేస్తుందని సంబంధిత అధికారులు వెల్లడించారు. అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 1,85, 545 మంది రైతులు రైతు బరోసా లబ్దిదారులు ఉండగా, అత్యధికంగా సిద్దిపేట జిల్లాలోని రైతాంగం రూ.1,162.62 కోట్ల నిధులను రైతు బరోసా కింద పొందారు.

మిగతా 6లో..

## స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికల సంఘం కసరత్తు..



7లో..

## కేంద్రం వీలైనంత త్వరగా

# జనగణన చేపట్టాలి

### కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా జనగణన చేపట్టాలని కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ డిమాండ్ చేశారు. 140 కోట్ల మందికి ఆహారభద్రత కల్పించాలనే ఉద్దేశంతో యూపీఏ హయాం లో తాము జాతీయ ఆహార భద్రతా చట్టం తీసుకొచ్చామని పేర్కొన్నారు. జనగణన జరగకపోవడం వల్ల 14 కోట్ల మంది ప్రజలు జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రయోజ నాలు కోల్పోతున్నారన్నారు. 2011 జనాభా లెక్కలనే పరిగణన లోకి తీసుకోవడం వల్ల ఇలా జరుగుతోందని తెలిపారు. కాబట్టి బీజేపీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం త్వరగా జనగణన నిర్వహించాలని కోరారు. 2013 సెప్టెంబరులో తాము రూపొందించిన ఎన్ఎఫ్ఎస్ఏ చట్టం దేశం లోని 140 కోట్ల జనాభాకు పోషకాహార భద్రత కల్పించడంలో ఓ మైలురాయిగా మారిందని చెప్పారు. ముఖ్యంగా కొవిడ్ సమయంలో ఈ చట్టం లక్షలాది కుటుంబాల కడుపు నింపిందని గుర్తు చేశారు. త్వరగా జనగణన చేపట్టడం వల్ల ఎన్ఎస్ఎస్ఏ కింద ఎందరో పేద ప్రజలు లబ్ధిపొందుతారని అన్నారు. ప్రజలకు ఆహార భద్రత ప్రత్యేక హక్కు కాదని , ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు. రాజ్యసభ సమావేశంలో పాల్గొన్న సోనియా గాంధీ జీరో అవర్‌లో ప్రజల ఆహారభద్రత గురించి ప్రసంగించారు. స్వతంత్ర భారత దేశంలో మొట్టమొదటిసారిగా ఎన్డీఏ పాలనలో దేశంలో జనాభా గణన నాలుగేళ్లకు పైగా ఆలస్యమైందని సోనియా విమర్శించారు. వాస్తవానికి 2021లోనే జనగణన నిర్వహిం చాల్సి ఉండగా, కేంద్ర ప్రభుత్వం దానిని విస్మరించిందని అన్నారు.

మిగతా 6లో..



### హైదరాబాద్ పరిసరాల్లో అక్రమ రవాణా నియంత్రణ బాధ్యత అప్పగింత

### సీఎం రేవంత్ కీలక నిర్ణయం..

### ఇసుక అక్రమాలపై ఉక్కుపాదం మోపాలి

### ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక..

### పేదలకు తక్కువ ధరకే అందించాలి

### గనుల సమీక్షలో వెల్లడించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## ఇసుక రవాణాపై పర్యవేక్షణకు ప్రత్యేకాధికారులు..

# నేనే తనిఖీలు చేస్తా

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం వేయాలని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. రాష్ట్రంలో సేకరిస్తున్న ఇసుకలో 80 శాతం హైదరాబాద్‌లో వినియోగం అవుతున్న నేపథ్యంలో రాజధాని నగరం పరిసరాల్లో ఇసుక అక్రమ రవాణాను అరికట్టే కీలక బాధ్యతను ఐపీఎస్ రంగనాథ్ నేతృత్వంలోని హైడ్రాకు అప్పగించారు. ఇప్పటికే హైదరా బాద్‌లో చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణను అడ్డుకొనే బాధ్యతను హైడ్రా చేపట్టిన సంగతి తెలిసిందే. గనులు, ఖనిజాభివృద్ధి శాఖపై సోమవారం రాష్ట్ర ముఖ్య మంత్రి తన నివాసంలో అధికారులతో సమీక్షించారు. సమా వేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద పేదలు నిర్మించుకుంటున్న ఇళ్లకు ఉచిత ఇసుకను అందించడానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. అక్రమ రవాణాను అరికట్టి, పేదలు, సామాన్య వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఇసుక రవాణా పర్యవేక్షణ కోసం ప్రత్యేకాధి కారులను నియమిం చాలని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేం దుకు జిల్లాల వారీగా కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలని ఖనిజాభివృద్ధి శాఖ అధికారులను ఆదేశిం చారు. ఇసుక అక్రమ రవాణాపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలతో నిఘా ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి ఇసుక రీచ్ వద్ద 360 డిగ్రీల కెమెరాలు, సోలార్ లైట్స్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన కంచె వేయాలని, రాకపోకలు నిర్దిష్ట గేట్ల ద్వారా జరిగేట్లు చూడాలని స్పష్టం చేశారు. ఇసుక రవాణా చేసే లారీలన్నీ ముందే ప్రభుత్వం దగ్గర నమోదయ్యేలా చూడాలని చెప్పారు. ఇసుక రీచ్‌లను అధికారులు తనిఖీ చేయాలని, ఇసుక మాఫియా మీద ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ఇసుకను బుక్ చేసిన 48 గంటల్లోగా విని యోగదారుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రాంతాల వారీగా సమీప రీచ్‌ల నుంచి వినియోగదారుడికి ఇసుక చేరేలా ఓ వ్యవస్థ ఉండాలన్నారు. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పోర్టల్‌ను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. సమస్య తలెత్తిన వెంటనే పరిష్కరించేలా వ్యవస్థలు సిద్ధం చేయాలని చెప్పారు. నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చూడాల న్నారు. ఇసుకను రవాణా చేసే వాహనాలకు ట్రాకింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని సీఎం చెప్పారు. ఆన్‌లైన్ బుకింగ్ విధానంలో సీఎం పలు మార్పులను సూచించారు. మధ్యాహ్నం నుంచి కాకుండా కార్యాలయ వేళల్లో మాత్రమే బుకింగ్ చేసుకునేలా వేళలను మార్చాలన్నారు. అక్రమ రవాణాకు సహకరించే అధికారులపై వేటు తప్పదని హెచ్చరించారు. ఎవరినీ ఉ పేక్షించేది లేదని స్పష్టం చేశారు. అవసరమైతే తానే స్వయం గా ఆకస్మిక తనిఖీలు చేస్తానని చెప్పారు. ఇసుక అమ్మకాలు పారదర్శకంగా, అక్రమాలకు తావులేకుండా జరగాలని, ఇందుకోసం శాశ్వత ఉద్యోగులకు బాధ్యతలు అప్పగిం చాలని సూచించారు. ఇసుక రవాణాకు సంబంధించి పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఆదేశించారు.

## వందశాతం రుణమాఫీ నిరూపిస్తే..

# రాజకీయ సన్యాసం..



- రాజీనామా చేసి పోటీ చేస్తే.. చిత్తుగా ఓడిస్తాం
- సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్
- కోస్గి మండల కేంద్రంలో రైతు దీక్ష
- హకీంపేట వద్ద కేటీఆర్‌కు గిరిజన మహిళల ఘన స్వాగతం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

‘ అయ్యా ముఖ్యమంత్రిగారూ.. మీ సొంత ఊరు కొండారెడ్డిపల్లికి వస్తాను. అక్కడ 100 శాతం మంది రైతులకు రుణమాఫీ అయ్యిందని నిరూపిస్తే.. అక్కడే నా శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేస్తాను. నిరూపించకుంటే నీవు రాజీనామా చేయడానికి సిద్ధమేనా’ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. నారాయణపేట జిల్లా కోస్గి మండల కేంద్రంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అధ్యక్షతన రైతు దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయ బిక్షపెట్టిన కొడంగల్‌కు అన్యాయం చేసేలా గిరిజన, దళితుల భూములను లక్ష్యంగా చేసుకొని ఫార్మా పేరుతో సాగు భూములను గుంజుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తొండలు గుడ్లు పెట్టే భూముల్లో.. పచ్చని పంట పొలాలు ఎలా ఉన్నాయని, అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన కందులు ఎలా పండుతున్నాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో దుర్మార్గపు పాలన నుంచి ఈ ప్రాంతాన్ని విముక్తి చేయాలన్నారు. 14 నెలల రేవంత్‌రెడ్డి పాలనలో రైతులు, యువత, మహిళలకు, పెద్దలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఒనగూరిందల్లా ఎనుముల కుటుంబంతో పాటు అదానీ, అంబానీలకు దోచిపెట్టడమే అని ఆరోపించారు. జనవరి 26న అర్ధరాత్రి తర్వాత రైతుల ఖాతాల్లో డబ్బులు టకీ టకీమని వేస్తామన్న మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతుబంధు డబ్బులు రూ.5వేలు వేశారని, కాంగ్రెస్ హామీ ప్రకారం రైతుల ఖాతాలో ఎకరాకు రూ.7500 వేయాల్సి ఉండగా ఇప్పటి వరకు మూడు పర్యాయాలు కలిపి మొత్తం రూ.17500 రైతులకు చెల్లించాల్సి ఉందన్నారు. ఫార్మా కంపెనీ పేరుతో దళిత, గిరిజనుల భూములను కాజేయాలని చూస్తే.. ఇక్కడి గిరిజనులు తిరగబడిన పాపానికి కలెక్టర్‌పై దాడి నేపం మోపి 40 మందిపై కేసులు పెట్టి జైలుకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ”సీఎం నియోజకవర్గంలో మీరు చేసింది న్యాయమే అయితే.. ఈ ప్రాంత ప్రజలు నిన్ను దీవిస్తున్నారనుకుంటే.. వెంటనే రాజీనామా చేసి మా పట్నం నరేందర్‌రెడ్డిపై పోటీ చెయ్యి.. నరేందర్‌కు 50 వేల మెజార్టీకి ఒక్క ఓటు తగ్గినా రాజకీయాలకు దూరం అవుతా” అని సవాల్ విసిరారు. త్వరలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు రానున్నాయి.. కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలకు వచ్చి ఓట్లడిగితే నిలదీసి అడగండి.. మీరు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రులు నీరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### లగచర్ల బాధితులకు అండగా ఉంటాం

లగచర్ల బాధితులకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని

మిగతా 6లో..

## మరణంలోనూ ఐదుగురికి ప్రాణం



హైదరాబాద్ : ఇటీవల నార్సింగ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన డాక్టర్ నంగి భూమిక బ్రెయిన్ డెడ్ కావడంతో, ఆమె అవయవాలను కుటుంబ సభ్యులు దానం చేసి ఐదుగురికి కొత్త జీవితాన్ని ప్రసాదించారు. కన్న కుమార్తెను కోల్పోయిన దుఃఖంలోనూ, అవయవాలు దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే.. ఎల్బీ నగర్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో డాక్టర్ గా పని చేస్తున్న నంగి భూమిక ఇటీవల నార్సింగ్ పోలీస్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేయించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్రమంలోనే ఆమె బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు ధృవీకరించారు. జీవన్ ధాన్ ట్రస్ట్ చొరవతో డాక్టర్ భూమిక అవయవాలు దానం చేసి మరో ఐదుగురికి ప్రాణం పోసేందుకు కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఆమె లివర్, కిడ్నీలు, గుండె, ఊపిరితిత్తులు ఐదుగురికి అమర్చేందుకు వైద్యులు నిర్ణయించారు. పుట్టెడు దుఃఖంలో కూడా ఔదార్యం చూపిస్తూ అవయవ దానం చేసేందుకు ముందుకు వచ్చిన డాక్టరమ్మ కుటుంబ సభ్యులకు ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన కుటుంబ సభ్యులకు సెల్యూట్ అంటూ ట్వీట్ చేశారు.

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
10-02-2025


## విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు..



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

వీధిలో నిర్లక్ష్యం అయితే చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ అంకిత్ హెచ్చరించారు. సోమవారం బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది, అనుమతి లేకుండా డిప్యూటేషన్ పై వెళ్లడం.. సమాచారం లేకుండా విధులకు గైరాజరైతే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆసుపత్రిలో ఉద్యోగుల హాజరు, రిజిస్టర్, మందులు వివరాలు, అవుట్ పేషంట్ల నమోదు, సక్రమంగా లేకపోవడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. రోగులకు అవసరమైన మందులను ఇండెంట్ పెట్టి తెచ్చుకోవాలని సూచించారు. రోగులు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, తదితరులున్నారు.

## దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కొరకు ప్రత్యేక శిబిరాలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణములను ఉచితంగా పంపిణీ చేసేందుకు జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ, అలింకో సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సోమవారం ప్రకటనలో తెలిపారు. జైపూర్, నస్పూర్, మంచిర్యాల, హాజీపూర్ మండలాల వారికి ఫిబ్రవరి 17న మంచిర్యాల పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్, చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి, భీమారం మండలాల వారికి ఫిబ్రవరి 18న చెన్నూర్ పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్, బెల్లంపల్లి, తాండూర్, కాసిపేట, నెన్నెల, భీమిని, కన్నెపల్లి, మందమర్రి రూరల్ , అర్బన్ ప్రాంతాల వారికి ఫిబ్రవరి 19న బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల రైతు వేదిక, లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల వారికి ఫిబ్రవరి 20న లక్షెట్టిపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శారీరక దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్, మూడు చక్రాల రిక్షా, వీల్ చైర్, చంక కర్రలు, చేతి కర్రలు, బదిరులకు (మూగ, చెవిటి) శ్రవణ యంత్రాలు, అంధులకు ప్రత్యేక మొబైల్ ఫోన్లు, చేతి కర్రలు, మానసిక దివ్యాంగులకు ప్రత్యేక కిట్లు అందించడం జరుగుతుందన్నారు. బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్ పొందేందుకు 80 శాతం వైకల్యం, ఇతర సహాయ ఉపకరణాలకు 40 శాతం ఆపైన తప్పనిసరిగా ఉండాలని, యుడిఐడి కార్డు, కార్డు నమోదు రశీదు నకలు ప్రతి, సదరం వైద్య ధృవపత్రము, జిల్లా మెడికల్ బోర్డు, అప్పిలేట్ మెడికల్ బోర్డు జారీ చేసిన వైద్య ధృవీకరణ పత్రము నకలు ప్రతి, ఆధార్ కార్డు, కార్డు నకలు ప్రతి, సంబంధిత తహశీల్దార్ చే పొందిన ఆదాయ ధృవపత్రము గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల 50 వేల రూపాయలకు మించి ఉండరాదని, దరఖాస్తుదారుని వయస్సు 16 సంవత్సరాల కంటే తక్కువ ఉండరాదని, ఒక్కొక్క దరఖాస్తుకు 2 చొప్పున వైకల్యం కనపడే విధంగా ఉన్న ఫొటోలు జత చేయాలని సూచించారు. నిర్ణీత తేదీలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్యాంప్ కు హాజరయ్యే వారు తప్పనిసరిగా సదరం ధృవపత్రంతో పాటు యుడిఐడి కార్డు ఉండాలని, లేని వారు ఆన్లైన్లో https://www.swavlambancard.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసిన రశీదు తీసుకొని రావాలన్నారు. గత 3 సంవత్సరాల కాలంలో శాఖ ద్వారా ఏ రకమైన సహాయ ఉపకరణాలు పొందిన యెడల వారికి ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ 6300556075, 8688531109 లను సంప్రదించ వచ్చునని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డికి మద్దతు

### దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగం శ్రీశైలం



టైమ్స్ ఆఫ్ వార్త–భిక్కనూర్

మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డికి, వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి కి సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగం శ్రీశైలం తెలిపారు. తమ సంఘం తరఫున మద్దతు లేఖను కరీంనగర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి, పీఆర్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి సమక్షంలో మద్దతు లేఖను అందజేశారు. దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చినందున వంగ మహేందర్ రెడ్డి గెలుపునకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## వార్షిక పరీక్షలలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జరుగనున్న 10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ సూచించారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి ఏ పురుషోత్తం నాయక్ తో కలిసి బిసి సంక్షేమ వసతి గృహాలలో విధులు నిర్వహిస్తున్న సంక్షేమాధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ మాట్లాడుతూ, 10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు. పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, పాఠ్యాంశాల సిలబస్ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నూతన మెను ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు గల ఆహారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, ఏఓ తిరుమల, సంక్షేమాధికారులు పాల్గొన్నారు.



## శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

### గోర్ సేన కామారెడ్డి జిల్లా అధ్యక్షులు దేగావత్ దేవిసింగ్ రాథోడ్



టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్

బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15 న సెలవు దినంగా ప్రకటించి, అధికారికంగా చేపట్టాలని గోర్ సేన కామారెడ్డి జిల్లా అధ్యక్షులు దేగావత్ దేవిసింగ్ రాథోడ్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ బ్రిటిష్ వారితో పోరాడిన వ్యక్తి అని ఆయన కొనియాడారు. అలాంటి వ్యక్తి జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని లేకుంటే బంజారాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు.

## బాన్సువాడ ఏఎంసి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

### మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గ బాన్సువాడ మండల మార్కెట్ కమిటీ నూతన క్యాలెండర్ ని ఆవిష్కరించిన మాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి. ఆయన వెంట నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, బాన్సువాడ ఏఎంసీ నూతన పాలకవర్గం ప్రతినిధులు, తదితరులున్నారు.

## కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో పూజ

### మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం వర్నీ మండలం కూనిపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో మొదటి పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీశాసనసభ్యులు,బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ , ఏనుగు రవీందర్ రెడ్డి. ఆయన వెంట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులున్నారు.

## అంబరాన్నంటిన పోచారం శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు...

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు, మాజీ డీసీసీబీ ఛైర్మెన్ పోచారం భాస్కర్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు,అభిమానులతో కలిసి జన్మధినాన్ని జరుపుకున్న పోచారం .తన జన్మదినం సందర్భంగా ఇష్ట దైవం బీర్కూరు మండలం తిమ్మాపూర్ శివారులోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా పోచారం ని అక్షింతలతో ఆశీర్వదించినపండితులు.అనంతరం వర్ని మండలం కునీపూర్ గ్రామంలో శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో శ్రీ హంపీ విరూపాక్ష విద్యారణ్య భారతి మహా స్వామి వారు , శ్రీ పిట్ల కృష్ణ మహరాజ్ స్వామితోకలిసిపాల్గొన్నారు.అనంతరం వర్ని మండల కేంద్రంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి అభిమానులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలోపాల్గొన్నారు.నసురుల్లాబాద్ మండల కేంద్రంలో స్థానిక నాయకులు, అభిమానులు ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకలలో కేక్కట్చేశారు.తదుపరి బాన్సువాడ పట్టణంలోని తన పుట్టినరోజు పురస్కరించుకుని మొక్కను నాటి, నివాసం వద్ద స్థానిక నాయకులు ఏర్పాటు చేసినబారీకేక్కునకట్చేశారు.ఈసందర్భంగా బాన్సువాడ , వర్ని మండల కేంద్రాలలో పి ఎస్ ఆర్ అభిమానులు ఏర్పాటు చేసిన రక్తధాన శిభిరాన్ని ప్రారంభించి, దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పోచారం శ్రీనివాస్ రెడ్డి అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.




## పోచారం స్వగృహంలో 76 జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ



తన 76వ పుట్టిన రోజు సందర్భంగా బాన్సువాడ లోని నివాసం వద్ద కుటుంబ సభ్యులు , బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి . ఈ సందర్భంగా పోచారం కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర అగ్రోస్ కాసుల బాలరాజు , మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

## నూతన వస్త్రధారణ మహోత్సవంలో పాల్గొన్న కాసుల బాలరాజు..



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల కేంద్రంలో జర్నలిస్ట్ ఆకునూరి కిరణ్ కుమార్తెలు నూతన వస్త్రధారణ కార్యక్రమములో సోమవారం పాల్గొన్న తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల బాల్ రాజ్ కృష్ణ రెడ్డి, గోపాల్ రెడ్డి, రఘు, ఆరీఫ్, మన్నన్ , గంగాధర్ ,యమా రాములు, సందీప్, శశికాంత్ , రఘు తదితరులు పాల్గొన్నారు.

## అడ్వాన్సడ్ టెక్నాలజీ కేంద్రాలతో ఆధునిక శిక్షణ

### రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటిఐ)లతో పాటు నూతనంగా ఏర్పాటు చేస్తున్న అడ్వాన్సడ్ టెక్నాలజీ సెంటర్ (ఏటిసి) లతో ఆధునీక సాంకేతికత కలిగిన శిక్షణ అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రాంగణంలో నిర్మిస్తున్న ఏటిసి సెంటర్, ఐటిఐ కళాశాలను ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ శాఖ చైర్మెన్ ,మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఉపాధి శిక్షణ సంస్థ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ సీతారామయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న ఐటిఐ కళాశాలలతో పాటు ఆధునిక సాంకేతికత కలిగిన అడ్వాన్సడ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి, శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఏటిసి సెంటర్ పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, నస్పూర్ మండలాల తహశీల్దార్లు రఫతుల్లా, శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
11-02-2025


# సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి పోస్టర్ ఆవిష్కరణ

**ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

**డా.భూక్య మురళి నాయక్**

**15న జరిగే సేవాలాల్ జయంతిని జిల్లా నలుమూలల నుండి తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపు**



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాద్ జిల్లా కేంద్రంలోని అనంతాద్రి గుట్ట సేవాగడ్ వేదికగా ఫిబ్రవరి 15న సత్ గరు సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తలపెట్టిన సత్ గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఎమ్మెల్యే మురళి నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన సేవాలల్ మహారాజ్ జయంతికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి వారికి సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ ర్యాలీ, సభకు సంబంధించిన పోస్టర్‌ను విష్కరించిన ఎమ్మెల్యే డా.మురళి నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని మా గిరిజన సోదరులు ఎంతో ఇష్టంగా కొలుస్తారు. కావున సేవలాల్ మహారాజ్ 286 జయంతి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది. మా ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాల నిర్వహించడం మా గిరిజనులకు ఎంతో సంతోషంగా ఉంది. ఇలాంటి సేవాలాల్ జయంతి ఉత్సవాలు కాకుండా మరెన్నో కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వం చేపడుతుందని గిరిజనులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఈ యొక్క వేడుకలు ఘనంగా నిర్వహించాలని, ఈ సభకు భారీగా గిరిజన సోదరులు సోదరీమణులు తరలిరావాలని, ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట ఎల్ హెచ్‌పిఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు అంగోత్ చందులాల్ సేవాలాల్ సేన వెంకన్న నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు భీమా నాయక్, భాస్కర్ నాయక్, బోడ రమేష్ నాయక్, నందులాల్ నాయక్, రవి నాయక్, హరిలాల్, బాదావత్ సురేష్, మాజీ వార్డు కౌన్సిలర్ హరిసింగ్ నాయక్, గణేష్, బిచ్చు నాయక్ గిరిజన నాయకులు సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉగ్గంపల్లి పిహెచ్‌సి నందు నార్మల్ డెలివరీ చేసిన వైద్య సిబ్బంది..



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

చిన్న గూడూరు మండలం ఉగ్గంపల్లి సోమవారం ఉదయం 1.00 గం ల సమయం లో ఉగ్గంపల్లి గ్రామం మంచె తండా కు చెందిన ప్రియాంకకు పురిటినొప్పులు రావడంతో ఆశా నిర్మల సహాయంతో పిహెచ్‌సికి రావడం జరిగింది. స్టాఫ్ నర్సు మాధవి, ఏ ఎన్ ఎం భారతిల సహాయంతో డా.ప్రవీణ్ నార్మల్ డెలివరీ చేయడం జరిగింది. 2.7 కేజీ ల బరువుతో మగ శిశువుకు ఉదయం జన్మనిచ్చింది. ప్రస్థుతం తల్లీ బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. పీహెచ్‌సిలో నార్మల్ డెలివరీ చేయడానికి కావలసిన అన్ని సదుపాయాలు ఉన్నాయని ప్రతీ ఒక్కరూ కూడా ఉగ్గంపల్లిలో పీహెచ్‌సినీ వినియోగించుకోవాలని వైద్యాధికారి డా.ప్రవీణ్ సూచించారు. ఈ కార్యక్రమంలో వలిఉద్దిన్, రాధకుమారి, ఆశాలు పాల్గొన్నారు.

## పోచారం శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బోర్లం గ్రామస్తులు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ వ్యవసాయ ప్రభుత్వ సలహాదారు బాన్సువాడ నియోజకవర్గం శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి కి వారి స్వగృహంలోపుట్టినరోజు సందర్భంగా సార్ కి కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బోర్లం గ్రామ నాయకులు కే. శ్రీనివాస్ రెడ్డి, నేర్రె నర్సింలు, పట్లోళ్ల పర్వం రెడ్డి, గోపన్ పల్లి సాయిలు, మంద శ్రీనివాస్, సయ్యద్ జలీల్, డాక్టర్ సాయిలు, కే .భరత్, మన్నె నాగభూషణం ,సయ్యద్ సులేమాన్, తదితరులు, పాల్గొన్నారు

## శ్రీ జగదాంబ దేవి మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలం యాచారం తండాలో శ్రీ జగదాంబ దేవి సేవాలాల్ మహారాజ్ ఆలయ 36 వార్షికోత్సవ మహోత్సవంలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో పాడిపంటలతో విరజిల్లాలని వేడుకున్నారు. మండల బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పంటలు ఎండకుండా చర్యలు తీసుకుంటాం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



వరి పంటలు ఉండకుండా చర్యలు తీసుకుంటామని డిఏఓ తిరుమల ప్రసాద్ అన్నారు. బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం దామరంచ, రైతు నగర్, బాన్సువాడ మండలం కొల్లూరు శివారులో వరి పొలాల కు నీరందకపోవడంతో పంటలను పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తామన్నారు. ఆయన వెంట ఏ డి ఏ అరుణ, ఎం ఏ ఓ కార్తీక్ ,ఏ ఈ ఓ మీనా, ఉన్నారు.

## వందశాతం రుణమాఫీ నిరూపిస్తే.. రాజకీయ సన్యాసం..

(మొదటి పేజీ తరువాయి)..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు. సోమవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో రైతు దీక్షకు వెళ్తున్న కేటీఆర్‌కు దుద్యాల మండలంలోని హకీంపేట్ స్టేజీ దగ్గర భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, గిరిజన మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం భూ నిర్వాసితులు ఏర్పాటుచేసిన స్టేజ్ దగ్గరకు కేటీఆర్ వెళ్లారు. పులిచర్ల కుంటతండాకు చెందిన భూ నిర్వాసితులు పాత్లావత్ ప్రవీణ్, జ్యోతి దంపతులకు జనవరి 17న ఆడబిడ్డ పుట్టింది. ఈ సందర్భంగా ఆ బిడ్డకు పేరు పెట్టాలని జ్యోతి కోరగా, దీనికి స్పందించిన కేటీఆర్ భూ పోరాటంలో పుట్టింది కాబట్టి.. పాపకు భూమి, ధాత్రి, ఆవని అనే మూడు పేర్లు సూచించారు. దీనికిగాను అందరి నుంచి భూమి అని పేరు చెప్పడంతో, పాపకు 'పాత్లావత్ భూమిబాయినాయక్' అని నామకరణం చేశారు. గిరిజన మహిళలు కేటీఆర్‌కు గోరిమాటి వీరణ(వస్త్రాన్ని)ను బహూకరించారు.

# జాతీయ రహదారి ఏర్పాటులో అర్హత గల బాధితులకు పరిహారం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన బాధితులకు పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన బాధితుల వివరాలను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకా రం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలి పారు. పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రా లు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని, నిర్దేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బాన్సువాడ వయా గాంధారి హైదరాబాద్ బస్సు సౌకర్యం కల్పించండి....



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గత 20 సంవత్సరాలుగా బాన్సువాడ వయా గాంధారి హైదరాబాద్ కు ఉదయం ఐదు గంటలకు బస్సు సౌకర్యం ఉండేది దసరా పండగ అప్పటి నుండి బస్సు రద్దు చేయడంతో మండల ప్రజలకు తీవ్ర ఇవ్వందులు అవుతున్నాయాని బస్సు సౌకర్యని పునరుద్ధంచాలని బాన్సవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ సరిత దేవి కి ఏబీవీపీ పూర్వ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిలుక సుమన్ వినతి పత్రం అందచేశారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గండివేట్ గ్రామానికి సాయంత్రం 5 గంటలకు బాన్సవాడ నుండి గండివేట్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని అలాగే బాన్సవాడ నుండి గాంధారి మీదుగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కూడా బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలనీ అయన డిమాండ్ చేశారు. ప్రజ ప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు తక్షణమే స్పందించి మండల ప్రజలు ఎదురుకుంటున్నా సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## సాయిబాబా దేవాలయం ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సురేందర్



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండలంలోని గౌరారం గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం 6వ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రములో ఎల్లారెడ్డి మాజీ శాసన సభ్యులు జజాల సురేందర్ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముద్దేలి ప్రాథమిక సహకార సంఘము అధ్యక్షుడు సజనపల్లి సాయిరాం, మండల మాజీ కో అప్సన్ నెంబర్ సయ్యద్ ముస్తఫా టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ

టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్



భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో గంగపుత్ర సంఘభవన నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. బిజెపి మండలం ఇన్చార్జ్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి సహకారంతో కుల సంఘాలను అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి అత్తెల్లి తిరుమలేష్ గ్రామ బిజెపి అధ్యక్షులు కమ్మరి నరేందర్, ప్రమీల, పావని, బాల్ రెడ్డి, ప్రవీణ్ చారి, చంద్రం, రాము, నరేస్, ప్రవీణ్ గౌడ్, రాములు, ఎల్లయ్య, శ్రీను, రాజయ్య, బిజెపినాయకులకుశాలువాతో సన్మానించారు.

## కాచాపూర్ విద్యార్థి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక




టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్

భిక్కనూర్ మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థి లక్ష్మణ్ రాష్ట్రస్థాయి షాట్ పుట్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల కామారెడ్డిలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. హాయ్ నన్ను క్రీడా పోటీ నిర్వాహకులు అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. త్వరలో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో ఆయన పాల్గొననున్నారు. ప్రభుత్వ పాఠశాలకు చెందిన లక్ష్మణ్ ఎంపిక కావడంతో ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల గెలుపు ఖాయం

**మన్నే మోహన్ రెడ్డి తనయుడు శ్రీనివాస్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



సంస్థాన్ నారాయణపురం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయ డంకా ముగించడం ఖాయం మన్నె శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఆసరాగా నిలుస్తూ అనేకమైనటువంటి అభివృద్ధి పథకాలను చేపడుతూ పరిపాలన చేస్తున్నది. మునుగోడు నియోజకవర్గం లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి లో ముందుకు నడుస్తున్నది వారి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల లో కాంగ్రెస్ పార్టీ విజయ డంక మోగించడం ఖాయమని ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలలోకి తీసుకువెళ్లి మరింత బలం చేకూర్చాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
11-02-2025


# గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలి

### మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో ఫిబ్రవరి 14 నుండి ఫిబ్రవరి 16 వరకు జరుగనున్న గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, ఘనంగా నిర్వహించాలని మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, మందమర్రి మండల తహశీల్దార్ సతీష్ కుమార్, క్యాతనపల్లి మున్సిపల్ కమీషనర్ రాజు, మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్ రెడ్డి, ఆదివాసీ సంఘ నాయకులు, జాతర కమిటీ ప్రతినిధులతో జాతర నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఫిబ్రవరి 14 నుండి ఫిబ్రవరి 16 వరకు జరుగనున్న గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. మున్సిపల్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం, త్రాగునీరు, రోడ్ల మరమ్మత్తు చర్యలు నిర్వహించాలని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అప్రమత్తంగా ఉంటూ, తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు భోజన ఏర్పాట్లు చేయాలని, అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనతో పాటు మున్సిపల్ శాఖ సమన్వయంతో పార్కింగ్ నిర్వహణ చేయాలని తెలిపారు. వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించాలని, అత్యవసర వైద్య సేవల నిమిత్తం అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని, అటవీ ప్రాంతం అయినందున యాంటీ వెనం ఇంజెక్షన్ ను అందుబాటులో ఉంచాలని, సిపిఆర్ బృందం ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణపై పోలీసు శాఖ అధికారులు పర్యవేక్షించాలని, ప్రముఖుల సందర్శనకు అనుగుణంగా తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఆదివాసీ సంఘాల నాయకులు, జాతర కమిటీ ప్రతినిధులు అధికార యంత్రాంగానికి సహకరిస్తూ, జాతర ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం ఎంపి గడ్డం వంశీకృష్ణ నిరంతర కృషి

### ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు.. రక్తదానం చేసిన కాంగ్రెస్ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతకు ఉపాధి తో పాటు కార్మికుల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ నిరంతరం కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని హైటెక్ సిటీలో గల చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి నివాసంలో సోమవా రం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించి, రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తు లు రక్తం లేక ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ గడ్డం వంశీకృష్ణ దృష్టికి తీసుకువెళ్లగా, స్పందించిన ఆయన వెంటనే రక్తదానం శిబిరం నిర్వహించాలని పిలుపునివ్వడంతో సుమారు 100 మంది కాంగ్రెస్, సోషల్ మీడియా, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రక్తదానం చేశారని తెలిపారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఇదే విధంగా మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటూ, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, సోషల్ మీడియా, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండి సదానందం ఆధ్వర్యంలో ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలో సోమవారం పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలను అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని మారుతి నగర్ లో గల అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ, అతని కుటుంబ సభ్యుల పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టి, సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఇదే విధంగా మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకుంటూ, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## మాల సంఘం నేతలు నేతకాని సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

### నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు

### రాష్ట్ర అధికార ప్రతినిధి గొల్ల రాజమల్లు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



నేతకాని సమాజాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన మాల సంఘ నేతలు బేషరతుగా క్షమాపణ చెప్పాలని నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సునార్కార్ రాంబాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి గొల్ల రాజమల్లు లు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణలో నేతకాని కులానికి జరిగిన అన్యాయంపై హైదరాబాద్ వేదికగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేతకాని కులానికి మద్దతుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ, మాజీ పార్లమెంట్ సభ్యుడు బోలకుంట వెంకటేష్ నేత, సంఘ రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ లు గ్రూప్-3లో మాలలతో పాటు నేతకాని కులాన్ని చేర్చడం వల్ల నేతకాని కులంలో ఉన్న చదువుకున్న విద్యార్థులకు రాబోయే ఉద్యోగం నోటిఫికేషన్ లో అన్యాయం జరుగుతుందని తెలిపారన్నారు. దీనిని ఓర్వలేని మాల సామాజిక వర్గానికి చెందిన పైడిమల్ల నర్సింగ్ అనే మాల సంఘం నాయకుడు నేతకాని కులం పై అనుచిత వాక్యాలు చేయడమే కాక మాజీ పార్లమెంట్ సభ్యుడు బోర్లకుంట వెంకటేష్ నేత, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ లను ఇష్టానుసారంగా మాట్లాడి, కించపరచడం జరిగిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణలో నేతకాని సామాజిక వర్గం జనాభాని తక్కువగా చూపించడం,నేతకాని కులాన్ని గ్రూప్-3లో ఉంచడం వల్ల రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనక పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తే, మాల సామాజిక వర్గంలోని కొంతమంది పైడిమల్ల నర్సింగ్ లాంటి వ్యక్తులు కులాల మధ్య చిచ్చు పెట్టేలా, రెచ్చగొట్టే వాక్యాలు చేయడమే కాక మాదిగ, బీసీ కులాలను సైతం అవమానపరిచేలా వ్యాఖ్యలు చేయడాన్ని నేతకాని మహర్ కుల పరిరక్షణ సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నేతకాని సామాజిక వర్గం నుంచి బోర్లకుంట వెంకటేష్ నేత గతంలో ఎంపీగా ప్రాతినిధ్యం వహించడానికి ఓర్వలేక నేడు మాల సంఘం నాయకులు నేతకాని సమాజాన్ని అణిచివేసే కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ఓవైపు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే వివేక్ అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని కోరగా, అందుకు విరుద్ధంగా పట్టణానికి చెందిన మాల సంఘం నాయకులు నేతకాని కులాన్ని అవమానపరిచేలా వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. మాల సంఘం నేతలు నేతకాని, మాదిగ, బీసీ కులాల పట్ల చేసిన వాఖ్యలు వెనక్కు తీసుకొని, డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని కులాలను కలుపుకొని, పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షుడు గోలేటి లక్ష్మి, రాష్ట్ర యువజన అధ్యక్షుడు అనపర్తి యువరాజ్, ప్రధాన కార్యదర్శి దుర్గం సంతోష్, మండల నాయకులు దుర్గం రాజయ్య లు పాల్గొన్నారు.

## ఈవోగా బాధ్యతలు స్వీకరించిన రాములు

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్



బోధన్ పట్టణంలోని శ్రీ ఏక చక్రేశ్వర శివాలయం, మారుతి మందిరం,నిజామాబాద్ కేంద్రంలోని శంభుని ఆలయం ,లక్ష్మీనారాయణ ఆలయాల ఈవోగా రాములు సోమవారం బాధ్యత లు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈవోగా బాధ్యతలు స్వీకరించిన రాములను ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## కేసిఆర్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు 71వ జన్మదినాన్ని పురస్కరించుకొని 17న తలసేమియా, సికిల్ సేల్, రక్తహీనత జబ్బుతో బాధపడే వారి కొరకు జిల్లా వ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కు లేఖ ద్వారా విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలకు చెందిన తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు సుమారు 800 మంది చిన్నపిల్లలు ఉన్నార ని, వీరందరికీ ప్రతి 15 రోజులకు ఒకసారి జీవితాంతం రక్త ఎక్కించాలని, వీరంతా మంచి ర్యాల్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో వైద్యం పొందుతున్నారన్నారు. వీరి కొరకు ముఖ్య మంత్రి కేసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించి, తలసేమియా, సికిల్ సేల్ వ్యాధిగ్రస్తులకు అండగా నిలవాలని కోరారు.

## ఘనంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకుడు సోత్కు సుదర్శన్ లు మాట్లాడుతూ, కాకా వెంకటస్వామి తనయుడు చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి వారసుడిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి, వారి ఆశయాలను కొనసాగిస్తూ, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని చెన్నూరు నియోజకవర్గంలో 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ను ఎల్లప్పుడూ చెన్నూరు ప్రజలు మర్చిపోరని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సింగరేణిని ప్రైవేటికరణ చేద్దామని ఆలోచనలు చేస్తుంటే, ఎంపీ గడ్డం వంశీకృష్ణ మొట్టమొదటిసారిగా పార్లమెంటులో సింగరేణి ప్రైవేటీకరణను అడ్డు కుంటామన్నారని గుర్తు చేశారు. ఎంపీ వంశీకృష్ణ కుటుంబం ఎల్లప్పుడూ కార్మికుల కొరకు, ప్రజల కొరకు పాటుపడే కుటుంబమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సింగిల్ విండో చైర్మన్ ఎస్ ప్రభాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, పుల్లూరి లక్ష్మణ్, పైడిపల్లి నర్సింగ్, నేరువట్ల శ్రీనివాస్, గడ్డం రజిని, కనకం రాజు, ఎండి జమీల్, మంకు రమేష్, ఎండి సుకూర్, మహంత్ అర్జున్, ఎర్ర రాజు, వడ్లురి సునీల్ కుమార్, బుర్ర ఆంజనేయులు గౌడ్, అంకం రాజకుమార్, నామిని ముత్తయ్య, బండి శంకర్ గౌడ్, రెడ్డి ఐల్లయ్య, సురేందర్, రాయబారపు కిరణ్, శ్రీనివాస్, మూడారం శేఖర్, తుంగపిండి విజయ్, వీరన్న, లక్ష్మణ్, ఎండి ఇసాక్, ఎండి జావిద్ ఖాన్, మహిళా నాయకురాలు పోచంపల్లి లక్ష్మీ, కవిత, గోలేటి లక్ష్మీ, రమేష్, వెంకటాద్రి, శ్రీనివాస్, రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన, సోషల్ మీడియా కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో బీఎస్పీ జిల్లా సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని డాక్టర్ నీలకంటేశ్వర్ గౌడ్ ఈఎన్టి ఆసుపత్రి ప్రాంగణంలో సోమవారం బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పీ) జిల్లా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించగా, ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి కాదాసి రవీందర్ హాజరయ్యారు. రవీందర్ మాట్లాడుతూ, బిఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ సిద్ధాంతాలను మాయావతి ముందుకు తీసుకుపోతున్నారన్నారు. ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాలు వివరించారు. అనంతరం కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, తెలుగుదేశం పార్టీ వివిధ పార్టీలకు చెందిన పలువురు బీఎస్పీ పార్టీలో చేరిగా, వాటికి పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సింగతి రంగనాథ్, వేముల వీరేందర్, దాగం శ్రీనివాస్, గాజుల శంకర్, ఎండి మతిన్ ఖాన్, రామిల్ల రాజేష్, కొంకటి రవీందర్, మడిపల్లి రాములు, కుమ్మరి కృష్ణ చైతన్య, దుర్గం శివకుమార్, దుగుట రాకేష్, మంతెన రవివర్మ లు కలరు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అపురూప వెంకటేశ్వర ఆలయంలో త్రిపురగవర్నర్ పూజలు..



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాట్లూరు మండల మామిడిపల్లి శివారులో గల అపూర్వ వెంకటయ్య ఆలయంలో త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు ఆలయ అర్చకుల చేత చేయించారు. పూజారులు అందించిన ప్రసాదం స్వీకరించారు. ఆయన వెంట ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, పశువు బోర్డు ఛైర్మెన్ పల్లె గంగ రెడ్డి, బిజెపి అధ్యక్షురాలు మాదారి మనత, దినేష్ కులాచారి, ఆలయ కమిటి ఛైర్మెన్ అమృతలత,ముప్పెడ గంగారెడ్డి, బీజేపీ ముఖ్య నాయకులు కార్యకర్తవు ఉన్నారు

# కమీషనరేట్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్ సైబర్ వారియర్

### రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సైబర్ నేరాల కట్టడిపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీఎస్సీఎస్బీ) ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ లో ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపీఎస్, ఐజి తెలిపారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో కమీషనరేట్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్ లో ఉన్న సైబర్ వారియర్ సిబ్బందికి పోలీస్ స్టేషన్లలో నమోదయ్యే సైబర్ నేరాల దర్యాప్తునకు తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి, అవగాహన కల్పిస్తూ, దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సిపి ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి మాట్లాడుతూ, అనుకోని రీతిలో సైబర్ నేరానికి గురైతే కంగారు పడకుండా ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలునని, సైబర్ వారియర్ అందుబాటులోకి వస్తారని తెలిపారు. సైబర్ వారియర్స్ 1930 ఫోన్లో ఫిర్యాదులను స్వీకరించడం, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్(ఎన్సిఆర్పి)లో నేరాన్ని నివేదించడం, అనుమానిత ఐడెంటిఫైయర్లను విశ్లేషించడం, అదేవిధంగా సోషల్ మీడియా, అన్ లైన్ ఆర్థిక మోసాలపై దర్యాప్తు చేయడం వంటి వాటిపై వారికి శిక్షణ, అవగాహనా కల్పించడం జరిగిందని, పోలీస్ స్టేషన్, టీఎస్సీఎస్ బీ మధ్య సైబర్ వారియర్లు సమన్వయ కర్తలుగా పని చేస్తారని తెలిపారు. శిక్షణ పొందిన వారు విధులు నిర్వహించే పోలీస్ స్టేషన్లలో నమోదయ్యే సైబర్ నేరాల విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉంటారన్నారు. సైబర్ వారియర్స్ కి ప్రత్యేకంగా ఒక సెల్ ఫోన్, సిమ్ కార్డ్ ను అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 ఫోన్ నెంబర్ కు, ఎన్సీఆర్పీ పోర్ట్ లో గాని, దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని సూచించారు. సైబర్ నేరం తో మోసపోయిన డబ్బును త్వరగా ఇప్పించే విధంగా నూతన పద్ధతిపై సైబర్ వారియర్స్ కు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇది వరకే సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోయిన వ్యక్తులు ఎవరన్నా ఉంటే వారి డబ్బు బ్యాంకులో ఫ్రీజ్ అయి ఉన్నట్లయితే వీలైనంత త్వరగా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేస్తారన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని, మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఇతర అన్ లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. ఏ పోలీస్ అధికారి నేరుగా వాట్సాప్, వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని చేసే కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్ల బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీ, అందుబాటులోకి వచ్చిన ఏఐ టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారని, అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణం 1930లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సిబ్బంది చిరంజీవి, నరేష్, కోటేష్, సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

TIMES OF VARTHA (11-02-2025)MAD_times of varha main (13-2).qxd 2/11/2025 6:03 AM Page 5



# బిజెపి ఓటమికి కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు కుమ్మక్కు



**బిజెపి నేత రఘునాథ్ వెరబెల్లి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై బిజెపి పార్టీని ఓడగొట్టాలని చూస్తున్నాయని బిజెపి నాయకుడు రఘునాథ్ వెరబెల్లి ఆరోపించారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బిజెపి పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు బిఆర్ఎస్ నిరుద్యోగ యువతను, ఉపాధ్యాయులను మోసం చేస్తే, ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం గత 14 నెలల నుండి యువతను, నిరుద్యోగ యువతను, ఉపాధ్యాయులను మోసం చేస్తుందని విమర్శించారు. 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులను, రైతు కూలీలను, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించక పేద ప్రజలను, 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి పేరుతో యువతను ఇలా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని ఎద్దేవా చేశారు. అదే విధంగా అటు ప్రభుత్వ ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, పీఆర్సీ అందించకుండా, ఇటు ఉద్యోగులను, ఉపాధ్యాయులను సైతం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన జిఓ నెంబర్ 317 కు వ్యతిరేకంగా ఉపాధ్యాయుల తరపున పోరాటం చేసిన పార్టీ బిజెపి మాత్రమే అని గుర్తు చేశారు. 317 జిఓ పై పోరాడి అప్పటి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ జైలుకు సైతం వెళ్లారన్నారు. అదేవిధంగా నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని, నిరుద్యోగ యువత పక్షాన ఎన్నో పోరాటాలు చేసిన ఘనత బీజేపీ పార్టీదే అని తెలిపారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, నిరుద్యోగ యువతకు అండగా ఉండి, వారి తరపున పోరాటం చేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని స్పష్టం చేశారు. జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి, బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు అయ్యి బీజేపీ పార్టీ అభ్యర్థులను ఓడగొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని, వచ్చే పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల కుట్రలు తిప్పికొట్టి, బీజేపీ అభ్యర్థులకు భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అన్ని విధాలుగా పట్టభద్రులకు, నిరుద్యోగ యువతకు, ఉపాధ్యాయులకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దుర్గం అశోక్, పత్తి వెంకట కృష్ణ, ఎనగందుల కృష్ణ మూర్తి, బియ్యాల సతీష్ రావు, జోగుల శ్రీదేవి, మాధవరపు వెంకట రమణ రావు, అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, గడ్డం స్వామి రెడ్డి, కర్రె లచ్చన్న, బొద్దున మల్లేష్, గాదె శ్రీనివాస్, బింగి ప్రవీణ్, మెరెడిగొండ శ్రీనివాస్, మెట్టుపల్లి జయరామరావు, కర్రె చక్రవర్తి, ఆర్నకొండ శ్రీనివాస్, రావణవేణి శ్రీనివాస్, నాగుల రాజన్న, దేవరకొండ వెంకన్న, కొండ వెంకటేష్, చిరంజీవి, చల్లా విక్రమ్, సదయ్య, దుర్గా ప్రసాద్, తరుణ్ సింగ్, కట్కూరి తిరుపతి, ఎల్కపల్లి పవన్, మహేష్ లు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యపు నీడలో సీసీ కెమెరాలు..

- ఎమ్మార్వో కార్యాలయంలో నేల చూస్తున్న నిఘా నేత్రం..
- బూజు పట్టిన మూడో కన్ను..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని పోలీసు అధికారులు పదే పదే చెబుతున్న మాట.సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించి ఎన్నో కేసులను ఛేదించిన సందర్భాలు ఉన్నాయి. నేరం చేసి తప్పించుకునే వారిని పట్టిస్తున్నాయి. ఎన్నో సంఘటనలకు ప్రత్యక్ష సాక్షిగా నిలుస్తున్న ఇవి నేడు నేల చూపులు చూస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిర్వహణకు నోచుకోని పరిస్థితి నెలకొందనే విమర్శలున్నాయి. ఎడపల్లి మండల్ తోపాటు గ్రామీణ ప్రాంతాల్లోని పలు గ్రామాల్లో దాతల సహకారంతో ఏర్పాటు చేశారు.అయితే నిర్వ హణ లేకపోవడంతో అవి పని చేయక లక్ష్యం నీరుగారుతోంది.ఏగ్రామాలలో ఎక్కడ ఎలాంటి సంఘటన జరిగినా తమకు సమాచారం తెలియాలని,నేరాల నియంత్రణకు ఉపయోగంగా ఉంటాయని భావించిన పోలీసులు వీటి ఏర్పాటుకు దృష్టి సారించారు.గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి దాతల సహకారంతో పెట్టించారు.వాటిని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అనుసందించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.అయితే ఎడపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద బయట ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు మాత్రం నేల చూపులు చూస్తున్నాయి. అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరా ఊడిపోయి నేలచూపులు చూస్తుంది. ఒకటి కిందికి చూడగా మరొకటి బూజుతో కూరుకుపోయింది.అటు సంబంధిత శాఖ అధికారులు ఇటు పోలీసులు వాటి నిర్వహణను పట్టించుకోకపోవడంతో చాలా వరకు పని చేయడం లేదు. దీంతో చోరీలు, ప్రమాదాలు జరిగినప్పుడు నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ఇబ్బంది పడాల్సి వస్తదని ప్రజలు పేర్కొంటున్నారు.

# కుల గణన శాస్త్రీయంగానే జరిగింది

**అయినప్పటికీ ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయి**

**మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



కులగణన శాస్త్రీయంగా జరిగినా ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ ఈరవత్రి అనిల్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాహుల్ గాంధీ సూచనల మేరకు బీసీలకు న్యాయం కోసం రేవంత్ సర్కార్ రాష్ట్రంలో కులగణన చేసిందని ఆయన గుర్తు చేశారు.కులగణన చేయని బీజేపీ ఈ రోజు కాంగ్రెస్ సర్కార్ ను విమర్శించడం శోచనీయమని,బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కులగణన ఎందుకు చేయలేదో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.జాతీయ చేనేత ఐక్య వేదిక నిజామాబాదు జిల్లా కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం సోమవారం నిజామాబాదు నగరంలోని పద్మశాలి కల్యాణ మండపంలో అట్టహాసంగా జరిగింది. వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తన్నీర్ శ్రీనివాస్, మెరుగు శ్రీనివాస్ లతో పాటు కార్యవర్గంచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ ఈరవత్రి అనిల్ మాట్లాడుతూ చేనేత రంగానికి కాంగ్రెస్ సర్కార్ చేయూతనిస్తుందన్నారు.త్వరలోనే చేనేత తదితర సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. చేనేత కార్మికుల సంక్షేమానికి వారి కష్టాలు దూరం చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. మాటలు తప్ప గత ప్రభుత్వాలు పద్మశాలీలకు ఏమీ చేయలేదని, ఎంపీగా అర్వింద్ ను గెలిపించినా ఆయన పద్మశాలీలకు చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. మాజీ ఎంపి రాపోలు ఆనంద్ భాస్కర్ మాట్లాడుతూ.. సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక పద్మశాలి సమాజం అని అన్నారు. నిరంతరం చైతన్య వంతంగా ఉండి చేనేత రంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత పద్మశాలీలందరిపై ఉందన్నారు. పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు దీకొండ యాదగిరి, జిల్లా అధ్యక్షులు బిజ్జు దత్తాద్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్గం హన్మాండ్లు, పద్మశాలి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరి, నగర పద్మశాలి సంఘం అధ్యక్షులు గుజ్జేటి వెంకటనర్సయ్య, జిల్లా పద్మశాలి సంఘం సలహాదారులు రాపెల్లి గురుచరణం, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గుడ్ల చంద్రభాగ, నగర అధ్యక్షురాలు బల్ల లక్ష్మీభాయి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

**రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. నిజామాబాద్, ఆర్మూర్ డివిజన్ల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్లో, బోధన్ డివిజన్ ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు బోధన్ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో సోమవారం వేర్వేరుగా మొదటి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్ప ర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావు లేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నోటిఫికేషన్ లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని పేరును అక్షరక్రమం కోసం పరిగణలోకి తీసుకుంటే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉండదని తెలిపారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుంచి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఈ శిక్షణ తరగతుల్లో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, డీ.ఎల్.పీ.ఓలు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు పాల్గొన్నారు.

# 8.6 లక్షల మందికి రైతుభరోసా..

(మొదటి పేజీ తరువాయి)..

ప్రభుత్వం రైతు బరోసా కింద నిధులను జనవరి 26వ తేదీన విడుదల చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇచ్చిన మాట ప్రకారం జనవరి 27వ తేదీన రాష్ట్రంలోని 577 పైలెట్ గ్రామాలను ఎంపిక చేసి 4,41,911 మంది రైతులకు 9,48,332.35 ఎకరాలకు రూ.5,689.99 కోట్లను విడుదల చేసింది. ఈనెల 5వ తేదీన ఒక ఎకరం వరకు 17,03,419 మంది రైతులకు 9,29,234.20 ఎకరాలకు రూ.5,575.40 కోట్ల నిధులను విడుదల చేసింది. సోమవారం నాడు రెండు ఎకరాల వరకు 8,65,999 మంది రైతులకు 11,79,247.17 ఎకరాలకు రూ.7,075.46 కోట్ల నిధులను మంజూరుచేసింది.

# జనగణన చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)..



తిరిగి ఎప్పుడు చేపడతారనే విషయంపై ఇప్పటివరకు స్పష్టత లేదని అసహనం వ్యక్తం చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జాతీయ ఆహార భద్రతా చట్టం కింద దాదాపు 81.35 కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందారని సోనియా తెలిపారు. గ్రామీణ జనాభాలో 75 శాతం, పట్టణ జనాభాలో 50 శాతం ప్రజలు దీనిద్వారా ప్రయోజనం పొందారన్నారు. ఈ పథకం ద్వారా ప్రతివ్యక్తికి నెలకు 5 కిలోల ఆహారధాన్యాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని సరస్వతి నగర్ కాలనీలోని విశ్వకర్మ భవన్ లో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సోమవారం శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం ధ్వజారోహణ, విశ్వకర్మ పూజ యజ్ఞ మహోత్సవము ఘనంగా నిర్వహించారు. భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఇంటెలి జెన్స్ ఎసిపి నాగేంద్ర చారి పాల్గొని ప్రత్యేక పూజా కార్యమాలు నిర్వహించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. సృష్టికి పూర్వమే విశ్వకర్మ నిర్గుణాకారంలో ఉద్భవించారన్నారు. పంచభూతాలు ఏర్పడక ముందే విశ్వకర్మ ఉద్భవించారని శ్రీకష్ణుడికి ద్వారకను, ధర్మరాజుకు ఇంద్ర ప్రస్థను, శివుడికి స్వర్ణలంకను నిర్మించిన విశ్వకర్మ ప్రసిద్ధి చెందారని గుర్తు చేశారు. అందువల్లనే అన్ని పరిశ్రమలలో విశ్వకర్మ పూజలు నిరాటంకంగా సాగుతున్నాయని చెప్పారు. చేతివృత్తుల వారికి ఆది దేవుడిగా విశ్వకర్మ పూజలు అందుకుంటున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో పట్టణ విశ్వకర్మ సంఘం వ్యవస్థాపకులు రామదాసు చారి, శివాలయం చైర్మన్ హరి కాంత్ చారి, పట్టణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ చారి, లక్ష్మణ్ చారి,హనుమాండ్లు చారి, సుధాకర్ చారి ,తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధిపై అధికారులతో సమీక్షా

**సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కృష్ణారావు**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో ఇంజనీరింగ్, హార్టికల్చర్, ఎలక్ట్రికల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో స్మశాన వాటిక లన్ని పరిశీలించాం. 60% శాతం పనులు పూర్తయ్యాయి, అన్ని స్మశాన వాటికల్లో బాలన్స్ పనులు పూర్తి చేయాలని ఇంకా నిధులు కావాలంటే అంచనాలు తయారు చేసి నాకు అందజేయాలని యం.ఎల్.ఎ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రములో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, యం. సబిహా గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్లు పగడాల బాబురావు, తూము శ్రావణ్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు ఎస్ .సి చిన్న రెడ్డి, ఈఈ గోవర్ధన్, శ్రీనివాస్, డిఈలు , ఎఈలు, హార్టికల్చర్, ఎలక్ట్రికల్ అధికారులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## ఢిల్లీలో ఎగిరిన కాషాయం

# గల్లీలో ఎగిరేవరకు విశ్రమించవద్దు

- ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, కొమురయ్యలను భారీ మెజారిటీతో గెలిపించాలి
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఢిల్లీలో ఎగిరిన కాషాయం జెండాను గల్లీలోనూ ఎగరవేసేంతవరకు విశ్రమించవద్దని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సి ఎన్నికల వర్క్ షాప్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాదు, మెదక్ పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సి ఎన్నికలు కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. ఢిల్లీలో ఎగిన కాషాయ జెండా గల్లీలో ఎగిరేవరకు ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా పని చేయాలనీ పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం నిరుద్యోగులను నిండా ముంచాయని అన్నారు. గత ప్రభుత్వం లక్ష ఉద్యోగాలు ఇస్తాం అంటే కాంగ్రెస్ రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఒక్క నోటిఫికేషన్ కొత్తగా వేసిన దాఖలాలు లేవన్నారు. గత ప్రభుత్వం 3 వేల నిరుద్యోగ భృతి అంటే కాంగ్రెస్ 4 వేలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశాయన్నారు. హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ లో ఏ ఒక్క హామీ నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం అయిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పై ప్రశ్నిస్తే కాంగ్రెస్ కేసులు పెడుతుందని మండిపడ్డారు. 317 జీవో, ప్రమోషన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ విషయంలో ఉద్యోగులు నానా ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు లేదన్నారు. ప్రశ్నించే గొంతుకలైన పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి అంజి రెడ్డిని, టీచర్ ఎమ్మెల్సి అభ్యర్థి మల్కా కొమురయ్యను భారీ మెజారిటీతొ గెలిపించె దిశగా కార్యకర్తలు పని చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కుల చారి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, ఇందూరు బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ కొండా ఆశన్న, అసెంబ్లీ కో కన్వీనర్ నారాయణ యాదవ్, మండల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంపై పట్టపగలు వెలుగుతున్న వీధిదీపాలు..




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

విద్యుత్ ఆదాకు ప్రభుత్వాలు ఎన్నో మార్గదర్శకాలు చేస్తున్నా క్షేత్రస్థాయిలో అవి అమలుకు నోచుకోవడం లేదు. విద్యుత్తు అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల అవి నీరుగారిపోతున్నాయి. గ్రామాల్లో రాత్రిళ్ళు మాత్రమే వెలగాల్సిన వీధిదీపాలు పట్టపగలు కూడా వెలుగుతుండడంతో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతోంది. దీనికి నిదర్శనం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం బయట పట్టపగలు వెలుగుతున్న ఎల్ఈడి వీధి దీపాలే సాక్ష్యం. ప్రభుత్వాలు గ్రామస్థాయిలో విద్యుత్తు ఆదా చేసేందుకు ఎల్ఈడి వీధిదీపాలు అమర్చేందుకు మార్పులు తీసుకువచ్చింది. పెద్ద మొత్తం వ్యయంతో ఏర్పాట్లు చేస్తున్నా విద్యుత్తు ఆదా మాత్రం అధికారులు చేయలేకపోతున్నారు. ఇకనైనా గ్రామస్థాయిలో పంచాయతీ సిబ్బంది, విద్యుత్తు అధికారులు పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాలపై దృష్టి సారించి విద్యుత్ ను ఆదా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## బ్రహ్మోత్సవాలకు రూ.2 లక్షల అందజేత

జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 09(మనం న్యూస్):



శ్రీయోగానంద లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కోడూరు గ్రామానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు సామా అభిషేక్ రెడ్డీ స్వామి వారి ఉత్సవాలకు రూ.2 లక్షల రూపాయల చెక్కును కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తి అలవర్చుకోవాలన్నారు. దేవాలయ అభివృద్ధికి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుడిపల్లి మధుకర్ రెడ్డి, దాసరి సోమయ్య,బైరబోయిన సైదులు, మహారాజు, నిమ్మల కుమార్, నిరంజన్, వెంకన్న, సంపత్, అర్చకులు అర్వపల్లి రాంబాబు అయ్యంగారు, పవన్ తదితరులు పాల్గొన్నారు

## ఎంపీడీవో గా భాధ్యతలు స్వీకరించిన చుంచు శ్రీనివాసరావు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని ఎంపీడీవో గా భాధ్యతలు స్వీకరించిన చుంచు శ్రీనివాసరావు నూతన ఎండి ఎండిఓని మండల పరిషత్ సిబ్బంది పరిచయం చేసుకొని అభినందించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, జర్నలిస్టుల కూడా కలిసి అభినందన తెలియజేసినారు. ఇంతకుముందు ఎంపీడీవో గా పనిచేసిన రామయ్య రిటైర్మెంట్ వలన ఖాళీగా ఉన్న స్థానంలో ఎంపీడీవోగా చుంచు శ్రీనివాసరావు వచ్చినారు .

## ఆరుగురుపై కేసు నమోదు..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోనినాగులవంచలోని ఒక పెట్రోల్ బంక్ సిబ్బందిపై గురువారం అర్ధరాత్రి జరిగిన దాడిపై ఆరుగురు పైకేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగుల మేర తెలిపారు. బోనకల్ మండలానికి చెందిన గోవిందాపురం ముష్టికుంటకు చెందిన హరీష్, గోపి, వంశీ, నవీన్ , శిరీష్, మనోజులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## నాగలవంచలో తిరుపతి తిరుపతమ్మ ఇరుముడి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలోని కోదండ రామాలయంలో తిరుపతమ్మ ఇరుముడి కార్యక్రమం కన్నుల విందుగా జరిగినది. పెద్ద ఎత్తున జరిగిన స్వాముల ఇరుముడి కార్యక్రమానికి భక్తులు కూడా అదే పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఇరుముడి కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో పురవీధుల్లో ఊరేగింపుగా వెళ్ళినారు.



## అంగరంగ వైభవంగా శ్రీలక్ష్మీనరసింహస్వామివారి కళ్యాణం..







టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన జాన్కంపేట్ శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం స్వామివారి కల్యాణం కన్నుల పండువగా కొనసాగింది. ఈమేరకు ఆలయ ఆవరణలో స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి లక్ష్మిదేవితో వివాహ వేడుకలు నిర్వహించారు. ఈమహోత్సవానికి వివిధ గ్రామల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి దీవెనలు పొందారు. ముందుగా సతి సమేతుడైన స్వామివారిని పల్లకిలో బాజా బజంత్రీల మధ్య కల్యాణ మండపానికి తీసుకువచ్చారు. లక్ష్మీ నరసింహస్వామి వారికి ఆలయ ఈఓ, గ్రామస్తులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం తాళికట్టు కార్యక్రమం నిర్వహించారు. యజ్ఞహోమం నిర్వహించారు. అనంతరం శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఉత్సవ విగ్రహాలతో పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం పోలీస్ కానిస్టేబుల్ జిలకర ప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. జిలకర ప్రసాద్ గత 15సంవత్సరాలుగా నిరంతరాయంగా అన్నదాన కార్యక్రమం చేపట్టడం పట్ల గ్రామస్తులు,పెద్దలు హర్శం వ్యక్తం చేస్తున్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎల్లుండి స్వామివారి రథోత్సవం,గురువారం కుస్తీ పోటీలు, చక్రతీర్థం (జాతర)తో శ్రీలక్ష్మీ నరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

## కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి 420.. కోర్టుకు అబద్ధపు సాక్ష్యం..



### జోనల్ కమిషనర్ తో యుగంధర్ రెడ్డి తీవ్ర వాగ్వివాదం..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు, బాలానగర్ కార్పొరేటర్ అవుల రవీందర్ రెడ్డి ఒక 420 అని, గ్రౌండ్ ప్లస్ 2 అనుమతులు తీసుకుని అక్రమంగా అదనంగా మరో మూడు అంతస్తులు అక్రమంగా నిర్మించి కోర్టుకు అబద్ధం చెప్పాడని, తక్షణమే చర్యలు చేపట్టి కూల్చివేతలు చేపట్టాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి సోమవారం కూకట్పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను లిఖిత పూర్వకంగా కోరారు. కేవలం రెండు అంతస్తులు కట్టుకుంటే కూకట్ పల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వేధిస్తున్నారని కింది కోర్టుకు అబద్ధాలు చెప్పిన వ్యక్తిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు. బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్ తో కాంగ్రెస్ నేతలతో జోనల్ కమిషనర్ ను కలిశారు. కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అక్రమ ఇంటి నిర్మాణాన్ని కూల్చివేయాలని కోర్టు ఆదేశాలు ఉన్నా కూకట్ పల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని, రాజ్యాంగం అందరికీ ఒక్కటేనని, కార్పొరేటర్ కు వేరే రాజ్యాంగం ఏదైనా ఉందా అని జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు. ఒక దశలో యుగంధర్ రెడ్డి, ఆకుల నరేందర్ ముదిరాజ్, మధు గౌడ్ లకు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఒక దశలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తన గొంతును గట్టిగా చేసి అరిచారు. కాంగ్రెస్ నేతలకు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ మధ్య తారాస్థాయిలో వాదోపవాదాలు జరగడంతో అధికారులు మధ్యలో కలుగజేసుకుని సర్ది చెప్పారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని 420 అని సంబోధించి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు, కార్పొరేటర్ అవుల రవీందర్ రెడ్డిని ఉపేక్షించే పరిస్థితి లేదని, 420 ఆవుల రవీందర్ రెడ్డికి కూకట్పల్లి జోనల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు సహకరిస్తున్నారని తీవ్రంగా ఆగ్రహించారు. అధికారుల చేతగాని తనంతోనే హై కోర్టు ఆదేశాలు ఉన్నా కూడా జోనల్ కమిషనర్ కూల్చివేతలు చేపట్టకుండా ఎందుకు తాత్సారం చేస్తున్నారని జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను ప్రశ్నించారు. యుగంధర్ రెడ్డి, మధు గౌడ్ లను శాంతించండి, కూర్చోండి అంటూ తన పక్కనే కూర్చో బెట్టుకుని సామరస్యంగా సమస్యను విన్నాడు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్. కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అక్రమంగా అదనంగా మరో మూడు అంతస్తుల అక్రమ నిర్మాణాలను కూల్చివేసేందుకు చర్యలు చేపడతామని జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ చెప్పినట్లు యుగంధర్ రెడ్డి అనంతరం జరిగిన విలేఖరుల సమావేశంలో పేర్కొన్నారు.

## శ్రీ వాసవి మాత విగ్రహ మూర్తి ప్రాణ ప్రతిష్ట

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ప్రారంభోత్సవం, శ్రీ వాసవి మాత విగ్రహ మూర్తి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కూకట్ పల్లి బాలాజీ నగర్ ఆర్యవైశ్య బస్తీ సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయ పున: ప్రారంభం, శ్రీ వాసవి మాత విగ్రహ మూర్తి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం వరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని వాసవి మాత దివ్యదర్శనమును గావించారు, ఆలయ నిర్మాణంలో వారి సహకారానికి ధన్యవాదాలు తెలియజేస్తూ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని వేద బ్రాహ్మణ ఆశీర్వచనములతో ఘనంగా సన్మానించారు, అనంతరం దైవ సమానులు వారి గురువర్యులైన కీర్తిశేషులు వడ్డేపల్లి నర్సింగ్ రావు జ్ఞాపకార్థం, వారి తల్లిదండ్రులైన కీర్తిశేషులు మందుల చంద్రయ్య, లలితమ్మ దంపతుల ఆశీస్సులతో వడ్డేపల్లి రాజేశ్వరరావు కరకమలములచే శ్రీ లలితా - విష్ణు సహస్ర నామ స్తోత్రాలు, భగవద్గీత పుస్తకములను ఆర్యవైశ్య సంఘం బస్తీ అధ్యక్షులు మందుముల మమత, సంతోష్ కుమార్ గుప్త, దంపతులు వారి సౌజన్యంతో ఆవిష్కరింపజేసి విగ్రహ ప్రతిష్ట, ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్నటువంటి భక్తులందరికీ పుస్తకాలను పంచడం జరిగింది.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
11-02-2025


## స్థానిక సంస్థల ఎన్నికలకు

# ఎన్నికల సంఘం కసరత్తు..

- ఏకగ్రీవాలకు ఎన్నికల సంఘం నోటా తో పోటీ ప్రతిపాదనలను సిద్ధం చేసిన ఈసీ
- ప్రభుత్వ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న ఈసీ

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయ్







తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసేందుకు కసరత్తు ప్రారంభించినట్లు విశ్వసనీయ సమాచారం. అంతేగాక స్థానిక సంస్థల ఎన్నికలు ఏకగ్రీవాలు చేసేందుకు ప్రభుత్వం చేయనున్న ప్రయత్నాలను ఎన్నికల సంఘం కీలకమైన నిర్ణయాలను తీసుకొనున్నది. ఈ మేరకు త్వరలోనే రాష్ట్రంలోని వివిద రాజకీయ పార్టీలతో చర్చించి ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపనున్నది. ఆయా గ్రామాలలో నిర్వహించబడును స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవాలు లేకుండా ఒక్క నామినేషన్ నమోదైన ప్పటికీ అటువంటి నామినేషన్లను నోటాగా భావించి అట్టి నామినేషన్ ను రెండవ పోటీ దారులుగా పేర్కొంటూ ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సిద్ధమవుతున్నట్లు విశ్వసించిన సమాచారం. ఈ మేరకు ఎన్నికల సంఘం రాష్ట్రంలోని మండల ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గాల సభ్యులతో పాటు ఎన్నికల నిర్వహణ కోసం ఇప్పటికే కసరత్తును ప్రారంభించినట్లు విశ్వసినీయసమాచారం. రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లకు అప్రమత్తం చేసింది. గత కొంతకాలంగా ప్రభుత్వం జిల్లాలలోని అధికారులను స్థానిక సంస్థల నిర్వహణ కోసం గ్రామాల వారీగా ఓటర్ లిస్టులను సిద్ధం చేయమని, అలాగే బ్యాలెట్ పేపర్ల ముద్రణ వంటి పనులను పూర్తి చేయడమే గాక పోలింగ్ కేంద్రాలను ఖరారు చేయమని ఇప్పటికే ఆదేశించిన విషయం తెలిసిందే. అదేవిధంగా ఎన్నికల శిక్షణ, తదితర పనులను పూర్తిచేయాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆయా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.కాగా ప్రభుత్వం ఎంపీటీసీల, జెడ్పిటిసిల రిజర్వేషన్ల కేటగిరీలను గెజిట్ నోటిఫికేషన్ ద్వారా విడుదల చేయాల్సిఉన్నది. ఎన్నికల నిర్వహణ కోసం రెవెన్యూ పోలీసులు పంచాయతీరాజ్ అధికారులు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలక పాత్ర పోషించనున్నారు. ఇప్పటికే జిల్లాల యంత్రాంగం మండల ప్రాదేశిక, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గాల వారిగా ఓటర్ల జాబితాను ప్రకటించేందుకు ఏర్పాట్లను కూడా ఎన్నికల సంఘం చేస్తున్నది. ఎన్నికల నోటిఫికేషన్ అనంతరం ఎంపీటీసీ జెడ్పిటిసి అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి ప్రతి మండలాన్ని రెండు మూడు క్లస్టర్గా విభజించే అవకాశం మెండుగా కనిపిస్తున్నాయి. అభ్యర్థుల నుండి నామినేషన్లు తీసుకునేందుకు ప్రీసైడింగ్ ప్రతి అధికారులను ఏర్పాటు చేయాల్సింది మండల కేంద్రం పరిసర గ్రామాలు కలిపి ఒక క్లస్టర్గ గా అధికారులు గుర్తించే అవకాశం ఉంది, మండలాల పరిధిలోని మేజర్ గ్రామాలను కల్పి క్లస్టర్ గా ఏర్పాటు చేస్తారా వేచి చూడాల్సింది. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారులను నియమించడానికి ఇప్పటికే ఆయా జిల్లాల యంత్రాంగాన్ని ఇప్పటికే సమాచారం సేకరించినట్లు విధితమౌతుంది. అంతేగాక స్టేజిల వారీగా ఎన్నికలు నిర్వహిస్తారా లేక ఒకేసారి ఎన్నికలలో ప్రభుత్వం నిర్వహించనున్నదా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాన్ని ఎన్నికల సంఘం వేచి చూస్తుంది. అభ్యర్థుల నామినేషన్ల పత్రాల సేకరణ, పరిశీలన, బరిలో ఉండాల్సిన అభ్యర్థుల తుది జాబితాను ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంది. అంతేగాక ఇప్పటికే ఆయా జిల్లాలలో సమస్యాత్మక గ్రామాలను ఇప్పటికే సేకరించినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం ఏకగ్రీవాలపై ప్రభుత్వ నిర్ణయం మేరకు ఒక నిర్ణయం ప్రకటించబోనున్నదని తెలిసింది. ముందుగా కాంగ్రెస్ నాయకత్వం ఎక్కడికక్కడ అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఏకగ్రీవాలు చేయాలని కోరిన విషయం తెలిసింది. అయితే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవాలు లేకుండా చూడాలన్నది ఎన్నికల సంఘం ఆలోచన. అంతేగాక ఆయా ప్రాదేశిక నియోజకవర్గం బరిలో దిగే అభ్యర్థుల నుండి ఒక నామినేషన్ ను స్వీకరించడమా లేక అటువంటి నామినేషన్ ను నోటా నామినేషన్ గా పరిగణించి రెండో పోటీదారులుగా ఎన్ని కలు నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీల నేతలతో ఈనెల 12న చర్చించి ప్రభుత్వంతో ఒక నిర్ణయం తీసుకోనున్నదని విశ్వసినీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ విషయంపై ఎన్నికల సంఘంతో చర్చించనున్న వివిధ రాజకీయ పార్టీలు తీసుకునే తీర్మానం మేరకు ప్రభుత్వంతో చర్చించి తుది నిర్ణయాని ఎన్నికల సంఘం ప్రకటించ నున్నదని తెలిసింది.

## యువత స్వయం ఉపాధినీ ఎంచుకోవాలి

### ఎస్ఐ ఐలయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



యువత జీవితంలో ముందుకు సాగేందుకు స్వయం ఉపాధి నీ ఎంచుకోవాలని నాగారం ఎస్ఐ ఐలయ్య అన్నారు. సోమవారం నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా లో డి. వీరలక్ష్మణరాజు ఉపాధి కోసం ఏర్పరచుకున్న రాయల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాల పై ఆధారపడకుండా స్వయం ఉపాధిని ఏర్పరచుకొని జీవితంలో అభివృద్ధి వైపు అడుగులు వేయాలని ఆయన సూచించారు. స్వయం ఉపాధి ఏర్పాటు వలన యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎలమకంటి సోమయ్య కొండ మల్లేష్ గుండ్ల తిరుపతి డి.వెంకన్న ఎల్లయ్య నరేష్ రవీందర్ జోసెఫ్ మహేష్ శివ చంద్రశేఖర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఏడునూతల సీతమ్మకీ ఘన నివాళి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఏడునూ తల శ్రీనివాసరావు మాతృమూర్తి సీతమ్మ సోమవారం 11 గంటలకు గోవిందా పురం (ఎల్) గ్రామంలో అనారోగ్యంతో కన్నుమూశారు. సీతమ్మ మృతదేహాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు సందర్శించి పూలమాలతో నివాళు లర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. వారి మృతి అత్యంత బాధాకరం.. వారి జీవితం నేటి తరం బిడ్డలెందరికో స్ఫూ ర్తి.. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సాను భూతిని తెలియ జేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వ రరావు, యేసుపోగు బాబు,వల్లంకొండ సురేష్ , తెల్లాకుల శ్రీనివాసరావు, ఇతర గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ ఆదినారాయణ స్వామిని దర్శించుకున్న శ్రీకాంత్ మున్షీ

### తెలంగాణ అఖిల భారత బ్రాహ్మణ మహా సంఘ్ అధ్యక్షులు శ్రీకాంత్ మున్షీ

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రతినిధి



సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం కొడకంచి గ్రామంలోని శ్రీ ఆదినారాయణ స్వామి ఆలయ ఆలయాన్ని తొలిసారిగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటిగా తెలంగాణ అఖిలభారత బ్రాహ్మణ మహా సంఘ్ అధ్యక్షుడు శ్రీకాంత్ మున్షి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని తెలంగాణలో కెల్లా వేయ్యేలా చరిత్ర కలిగిన ప్రసిద్ధి చెందిన ఆలయం శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆదినారాయణ స్వామివారి ఆలయం ఇక్కడ బంగారు బల్లి వెండిబల్లి ఎంతో విశేషమని పేర్కొన్నారు. నేటి నుండి బ్రహ్మోత్సవాలు మొదలుకొని 10వ తేదీ వరకు ఉంటాయని 8వ తేదిన ముఖ్య ఘట్టమని జాతర రథయాత్ర ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత బ్రాహ్మణ మహా సంఘ్ అధ్యక్షుడు శ్రీకాంత్ మున్షీ, వేణుగోపాలరావు, ఆలయ కమిటీ చైర్మన్ రామోజీరావు, ధర్మకర్తలు కొండల్ రావు, వెంకట మల్లికార్జున్, శ్రీనివాస్ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అర్చకులు రంగరాజన్ పై దాడి చాలా బాధాకరం..

### రంగరాజన్ కుటుంబానికి అండగా ఉంటాం.. టిజెఎస్పి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శ్రీ చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై జరిగిన దాడిని ఖండిస్తూ జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ బొంగునూరి మహేందర్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధా రాం రాజలింగం, వీర మహిళా విభాగం అధ్యక్షురాలు కావ్య , రంగరాజన్ నివాసమునకు వెళ్లి దాడికి జరిగిన పరిస్థితులను తెలుసుకొని పరామర్శించారు. ఈ సందర్భంగా జనసేన రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ రంగరాజన్ పై జరిగిన దాడి బాధాకరమైన విషయమని దోషులను రాష్ట్ర ప్రభుత్వము వెంటనే పట్టుకొని కఠిన శిక్ష విధించాలని , రంగ రాజన్ కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరుతూ పవన్ కళ్యాణ్ జన శ్రేణులు వారికి అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు , గ్రేటర్ హైదరాబాద్ నాయకులు, జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఖమ్మంలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అభిమానులు, సన్నిహితుల మధ్య దయాకర్ రెడ్డి కేక్ కట్ చేశారు. జన్మదిన వేడుకలకు హాజరైన పలువురు సన్నిహితులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకలలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, టెలికం అడ్వైజరీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, భాగం నాగేశ్వరరావు, తుళ్లూరు లక్ష్మీనరసయ్య, కన్నేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చలో కోస్గి రైతు మహా ధర్నా..

### కేటీఆర్‌తో కలిసి బయలుదేరిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు...



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బి ఆర్ ఎస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి మండల చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే రైతు మహా ధర్నాకి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసి బయలుదేరిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు రంగారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నియోజకవర్గంలో జరిగిన రైతు మహాధర్నాలో రైతులను చూస్తుంటే కొడంగల్ నియోజకవర్గ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని ముఖ్యమంత్రి పీఠం ఎక్కి తన నియోజకవర్గం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు రైతు బంధు, రైతు రుణమాఫీ, రైతు బీమా, పథకాలు ఏమి ఇవ్వలేదని రాష్ట్ర ప్రజలకు ఇంకా ఏమిస్తాడని అన్నారు. ఇకనైనా కక్షపూరిత రాజకీయాలను వదిలిపెట్టి ప్రజలకు ఏదైతే వాగ్దానాలు చేశారు అవి నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి సతీష్ రావు, వెముల ఆంజనేయులు, పర్వత సతీష్ కుమార్, పల్లపు బాబు, గౌని శ్రీనివాస్ సాగర్, సిల్వర్ మనీష్, జగదీష్, రాము, భాస్కర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయచైతన్య అవగాహన సదస్సులో సివిల్ జడ్జ్ కార్తీక్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాలలో జరిగిన న్యాయ చైతన్య అవగాహన సదస్సులో మధిర జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ బాలికలకు పోక్సో చట్టం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి టెన్త్,ఇంటర్ విద్యార్థినీలకు వివరించారు.పౌష్టికరమైన ఆహారం తీసుకోవాలన్నారు.మంచిగా కష్టపడి,ఇష్టంతో చదవాలన్నారు. విద్యార్థులు సమయ భావాన్ని కలిగి ఎలా చదవాలో ముఖ్యమైన పాయింట్స్ గురించి తెలియజేశారు.పాఠశాల సిబ్బందిని అభినందించారు.అనంతరం వంట గది, డైనింగ్ హాల్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సభ్యులు కోట వెంకట్,కన్నెపోగు వెంకటేశ్వర్లు (కే.వీ.ఆర్),ప్రిన్సిపాల్ పద్మావతి,కోర్టు సిబ్బంది వెంకన్న, మల్లేశం,ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఇంచార్జి బండి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజక వర్గం బాలాజీ నగర్ డివిజన్ లో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుష్పా రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రతాప్ రెడ్డి, నాగార్జున ,సునీల్ యాదవ్, మధురి రాము, శివ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999